

పెండింగ్ పనులు పూర్తి చేస్తున్నాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతులపై దృష్టి
- సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయితే ఇబ్బందులు ఉండవు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్‌లలో మొత్తం 5 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 45 రోజులుగా సాగిన పాదయాత్రలో అక్కడక్కడా పెండింగ్‌లో ఉన్న పనులు గుర్తించి ప్రజల నుంచి స్వీకరించిన వినతులను దృష్టిలో పెట్టుకొని వెంటనే నిధులు మంజూరు చేస్తూ పనులు పూర్తి చేసేందుకు శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 95 శాతం పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు విషయంలో ఎటువంటి రాజీ పడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

◆ పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయితే కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అందుకు నిదర్శనమే జాతీయ స్థాయిలో అన్ని రంగాల్లో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందనడంలో సందేహం లేదన్నారు. ప్రపంచ వేదికలపై తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందననారు. అందుకు మంత్రి కేటీఆర్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కార్పొరేటర్లు పగుడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, కోఆర్డినేటర్ సతీష్ అరోరా, అధికారులు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు స్థానికుల కృతజ్ఞతలు..

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్‌లో ఇటీవల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిర్వహించిన పాదయాత్రలో స్థానికుల నుంచి తెలుసుకున్న సమస్యలను పరిష్కరించే దిశగా కావాల్సిన నిధులను మంజూరు చేయించారు. వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ శిరీషా బాబురావుతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ ఈ సందర్భంగా కార్పొరేటర్ శిరీష బాబూరావు మాట్లాడుతూ... ఇది వరకు ఎన్నడూ లేనంతగా ఎమ్మెల్యే కృషితో బాలాజీనగర్ డివిజన్ అభివృద్ధి చెందిందన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సీహెచ్. ప్రభాకర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మహిళా అధ్యక్షురాలు అరుణశెట్టి, వర్కు ఇన్‌స్పెక్టర్ శ్రావణ్, వాటర్ వర్క్స్ మేనేజర్ వైష్ణవి, సలోమి, వినయ్‌కుమార్, ఎస్ఎఫ్‌ఏ చిరు తదితరులు పాల్గొన్నారు.



బాలాజీనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష బాబూరావు

ఆలయ కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండురంగానగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయం నూతన పాలక కమిటీ ప్రమాణ స్వీకారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కె. మోహన్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి జీఏకే కృష్ణ, చైర్మన్, నూతన పాలక కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా వీఎస్‌వీ సత్యనారాయణ, ధర్మకర్తలుగా రేవతి, సత్యనారాయణ స్వామి, రామునాయక్, సుశీల్‌కుమార్ యాదవ్, సత్యనారాయణ కుమారాచార్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. దేవునికి సేవ చేసే అదృష్టం కొందరికే లభిస్తుందని... అది మీకు లభించటం పూర్వజన్మ సుకృతమని కమిటీ సభ్యులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

నేడు ప్రగతి నివేదన సభ

మంత్రి కేటీఆర్ రాక..



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ ఫోరమ్ మాల్ వద్ద కేటీఆర్ పార్కులో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రగతి నివేదన సభ జరుగుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 45 రోజుల పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు తెలిపిన చిన్న సమస్యలను పరిగణలోకి తీసుకొని ఎక్కడికక్కడ చర్యలు చేపట్టామన్నారు. పదేళ్ల కాలంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలిపే విధంగా మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా ప్రగతి నివేదన సభ నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివాలయం పక్క వీధిలో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, జలమండలి మేనేజర్ అనిల్, జీహెచ్‌ఎంసీ ఏఈ పవన్‌తో కలిసి సమస్యలపై పర్యటించారు. పాదయాత్రలో భాగంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు కోసం అభ్యర్థించగా అధికారులతో చర్చించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ పరిధిలో రూ.50లక్షల నిధులతో రాజీవ్‌గాంధీ నగర్‌లో నిర్మాణ దశలో ఉన్న మొగులమ్మ కాలనీలో సీసీ రోడ్ల పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గుడ్ల శ్రీనివాస్‌యాదగిరి, ఇంతియాస్, శశి, వర్కు ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

పాలాభిషేకం...

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రిసోర్స్ పర్సన్లకు వేతనాలు పెంచి తీపి కబురు అందించిన సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమక్షంలో డివిజన్ ఆర్పీలు కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.

స్వచ్ఛ భారత్

మూసాపేట: ఎస్ సంజీవరెడ్డి ఫౌండేషన్ తరపున ప్రశాంత్‌నగర్‌లో గాంధీ జయంతి పురస్కరించుకొని బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్. సంజీవరెడ్డి, శివకుమార్, అరుంధితో పాటు సుమారు ఇరవై మంది పాల్గొని రోడ్లపైన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, స్లమ్ ప్రాంతంలోని స్క్రాప్‌ను తొలగించి బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేశారు. అనంతరం తడి, పొడి చెత్త వేరుచేసేందుకు ఆకుపచ్చ, ఎరుపు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేసింది.

యూజీడీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

బాలానగర్: ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫూల్‌బాగ్ కాలనీ పరిధిలో రూ.18లక్షల నిధులతో చేపట్టిన యూజీడీ పైపులైన్ పనులకు కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్‌కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

బాలుడి అదృశ్యం

బాలానగర్: ఆడుకోవడానికి బయటకు వెళ్లిన ఓ బాలుడు తిరిగి ఇంటికి రాని సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. సంగిరెడ్డి, శ్వేత దంపతులు శ్రీశ్రీ నగర్‌లో తమ కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. భర్తకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో శ్వేత భర్తను తీసుకొని మూసాపేట హాస్పటల్‌కు వెళ్లింది. అంతకు ముందే ఆడుకోవడానికి వెళుతున్నానని చెప్పిన రోహిత్ రెడ్డి (6) బయటకు వెళ్లాడు. ఆస్పత్రి నుంచి వచ్చిన తరువాత ఎంత సేపటికి కొడుకు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఎంత వెతికినీ ఆచూకీ లభ్యం కాలేదు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసలు తెలిపారు.



రేషన్‌కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడానికి దరఖాస్తు

బాలానగర్: రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేయించుకోవాలని అనుకునే వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని బాలానగర్ సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మీ సేవలో దరఖాస్తు చేసిన రశీదును తీసుకొని బాలానగర్‌లోని సివిల్ సప్లై కార్యాలయానికి వస్తే కార్డులో కొత్త పేర్లు నమోదు చేస్తామని తెలిపారు. అదే విధంగా మరణించిన వారి పేర్లను తొలగిస్తామని పేర్కొన్నారు.

బిల్లులు చెల్లిస్తేనే పనులు

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి కాంట్రాక్టర్స్ జోనల్ పరిధిలో ఏ కాంట్రాక్టర్ కూడా పనిచేయొద్దని బుధవారం తీర్మానించారు. మార్చి వరకు పేరుకుపోయిన బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎవరైనా ఈ తీర్మానానికి విరుద్ధంగా పనిచేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

షైరింగ్ పోటీల్లో ప్రీతికుమారికి రజతం

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీలోని ప్రగతి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ కేడెట్ జేయూఓ ప్రీతికుమారి సింగ్ జాతీయస్థాయి ఫైరింగ్ పోటీలలో రజత పతకం సాధించింది. వివిధ స్థాయిల్లో ఫైరింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం ఎన్‌సీసీ డైరెక్టరేట్ తరుపున జాతీయస్థాయిలో జరిగే ఆల్ ఇండియా ఫైరింగ్ మహిళా విభాగంలో పాల్గొంది. బుధవారం హైదరాబాద్ చేరుకున్న ప్రీతిసింగ్‌కు, బృంద సభ్యులను ఎన్ఎస్ఎస్ అధికారులు, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ అధికారులు అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, సెక్రటరీ రవీందర్‌రావు, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ డి. రత్నాజీ, అధ్యాపకులు ప్రీతిసింగ్‌ను అభినందనలు తెలిపారు.

మహిళలు అన్నీ రంగాలలో రాణించాలి

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మహిళలు అన్నీ రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం ప్రగతి పథంలో నడుస్తుందని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో ఎల్‌బీనగర్, హస్మత్‌పేటలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.



